ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Thursday, June 25, 2009 4: 52 hrs IST




# సి.పి.బ్రౌన్ సమాధికి లండన్ తెలుగువారి సంరక్షణ

## దత్తత తీసుకోనున్న తాల్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తెలుగుభాష పునరుత్తేజానికి కృషి చేసిన చార్లెస్ ఫిలివ్ బ్రౌన్ మహాశయుని సమాధిని లండన్‌లో స్థిరపడ్డ తెలుగు వారు దత్తత తీసుకోనున్నట్లు ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. లండన్‌లోని కెన్సిల్ గ్రీన్ వద్ద ఉన్న బ్రౌన్ సమాధిని ఇటీవల యార్లగడ్డ, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ బృందం ఇటీవల కనుగొన్న విషయం తెలిసిందే. బ్రౌన్ వారసులు ఎవరూ లేకపోవడంతో ఆయన సమాధిని సంరక్షించే వారు కరవయ్యారు. దీంతో శిథిలావస్థకు చేరి గుర్తించడానికి కూడా వీలులేకుండా తయారైంది. ఈ విషయాన్ని తాము అక్కడి తెలుగువారికి వివరించగా బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవకు కృతజ్ఞతగా తామే ఆయన సమాధి సంరక్షణ బాధ్యతలు చేపడతామని తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ముందుకొచ్చినట్లు యార్లగడ్డ తెలిపారు. ఈమేరకు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాములు హామీ ఇచ్చారని, ఈనెల 27న లండన్ మేయర్, శ్మశాన వాటిక నిర్వాహకులతో మాట్లాడి దత్తత స్వీకార కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు చెప్పారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ మనుగడ ప్రస్తుతం ప్రశ్నార్థకమైందని, కనీసం ఆరుగురు విద్యార్థులు చదివితేనే ఆ విభాగం కొనసాగుతుందని, రూ.12 లక్షల మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే దాని ద్వారా వచ్చే వడ్డీని ఆ విద్యార్థులకు ఉపకార వేతనంగా ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. లేదంటే ఎంతో పేరున్న విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం అస్థిత్వం కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు సహాయం చేయాలని కోరేందుకు లండన్, అమెరికాలో తెలుగువారిని అర్థించనున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి చెందిన భాషాభిమానులు కూడా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

Call Toll Free 1-(877) NYL-ASIA NEW YORK LIFE
స్థిరాస్థి



TeluguMarriages.Com
55K Profiles